మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-4-2025






పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు మహా పత్రిక శ్రీరామ నవమి శుభాకాంక్షలు





భద్రాచలం - మహా

# కళ్యాణం చూతము రారండి

## నేడే భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం

- ముత్యాల తలంబ్రాలతో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- భక్తులతో భక్తాద్రిగా మారిన భద్రాద్రి
- సీఎం పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు

దక్షిణ అయోధ్య భద్రాద్రి పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని మిథలా స్టేడియంలోని శిల్ప కళా శోభిత కళ్యాణ మండపంలో శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. తొమ్మిది సంవత్సరాలు తర్వాత ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015,2016 సంవత్సరాలలో జరిగిన సీతారాములు కళ్యాణం కు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చారు. అప్పటి నుండి నేటి వరకూ భద్రాద్రిలో జరిగే శ్రీరామ నవమి వేడుకలలో కెసిఆర్ పాల్గొనలేదు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రులు ఒక సారి ప్రభుత్వ సి ఎస్ దంపతులు, మరోసారి కెసిఆర్ మనమడు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

FOLLOW: @ANNTELUGU
6-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కల్యాణం చూతము రారండి

## నేడే భద్రాద్రిలో సీతారాముల కల్యాణం

**భద్రాచలం - మహా:** దక్షిణ అయోధ్య భద్రాద్రి పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని మిథలా స్టేడియంలోని శిల్ప కళా శోభిత కళ్యాణ మండపంలో శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. తొమ్మిది సంవత్సరాలు తర్వాత ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015,2016 సంవత్సరాలలో జరిగిన సీతారాములు కళ్యాణం కు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చారు. అప్పటి నుండి నేటి వరకూ భద్రాద్రిలో జరిగే శ్రీరామ నవమి వేడుకలలో కెసిఆర్ పాల్గొనలేదు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రులు ఒక సారి ప్రభుత్వ సి ఎస్ దంపతులు, మరోసారి కెసిఆర్ మనమడు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. 9 సంవత్సరాలు తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామయ్య కళ్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు భద్రాద్రి రానున్నారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులతో భద్రాద్రి భక్తాద్రిగా మారిపోయుంది.



### భారీ బందోబస్తు ఏర్పాటు

రామయ్య కళ్యాణానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పలువురు హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో శనివారం నుండే భారీ బందోబస్తు నిర్వహించారు. మొత్తం 1800 మంది ఎస్ పి, ఏ ఎస్ పి, డి ఎస్ పి, సి ఐ, ఎస్ ఐ, ఏ ఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హెూమ్ గార్డ్స్, మహిళా పోలీస్ సిబ్బంది కాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ప్రత్యేక భద్రతా బలగాలు ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

### ప్రసాదం అందేలా...

భద్రాద్రిలో నేడు జరిగే శ్రీసీతారాముల కళ్యాణం తిలకించిడానికి ఇప్పటికే పెద్ద ఎత్తున భక్తులు భద్రాద్రి తరలి వచ్చారు. మొత్తం లక్ష మందికి పైగా భక్తులు వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా భక్తులందరికి స్వామి వారి కల్యాణ తలంబ్రాలు, ప్రసాదం అందజేయటానికి 80 తలంబ్రాల కౌంటర్లు, 19 ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశారు.

### 32 వేల మంది వీక్షించేలా..

రామయ్య కళ్యాణం జరిగే మిథలా స్టేడియం ను 24 సెక్టార్లు గా విభజించారు. ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ 24 సెక్టార్లలో మరియు ఫ్రీ గ్యాలరీ లో మొత్తం 32 వేల మంది భక్తులు కూర్చుని స్వామి వారి కళ్యాణం తిలకించేలా ఏర్పాటు చేశారు.

### ప్రత్యక్ష ప్రసారం

భద్రాద్రిలో జరిగే స్వామి వారి ఎదుర్కోలు, కళ్యాణం, పట్టాభిషేకం ఉత్సవాలను భద్రాచలం వచ్చి ప్రత్యక్షంగా వీక్షించలేని సుదూర ప్రాంతాలలో ఉన్న భక్తులు వీక్షించేందుకు సమాచార ప్రచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. వీరు అందించే లింక్ ద్వారా పలు టీ వి చానళ్ళు ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాయి. దీంతో ప్రపంచంలో ఎక్కడి నుండి అయినా స్వామి వారి కళ్యాణం చూసే సౌకర్యం కల్పించారు.

### భక్తులకు సకల సౌకర్యాలు

కళ్యాణం తిలకించేందుకు భద్రాద్రి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వసతి, త్రాగునీరు, అత్యవసర చికిత్స కొరకు ప్రధమ చికిత్స కేంద్రాలు, సమాచారం తెలుసుకునేందుకు ప్రత్యేక క్యూ ఆర్ కోడ్, వేగంగా దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ, ముఖ్యమైన కూడళ్లలో మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు.



### సిఎం పర్యటన ఇలా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ లోని ఇంటివద్ద నుండి బయలుదేరి బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 8.45 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్ లో భద్రాచలం బయలుదేరుతారు. 10 గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో దిగి సారపాక ఐ టీ సి గెస్ట్ హౌస్ కి చేరుకొని 20 నిముషాలు విశ్రాంతి తీసుకుని 10.30 కు భద్రాచలం బయలుదేరుతారు. 10.40 నుండి 11 గంటల వరకూ భద్రాచలం స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం 11.10 గంటల నుండి 12.30 గంటల వరకూ మిథలా స్టేడియంలో జరిగే స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. 12.30 కు భద్రాచలం నుండి బయలుదేరి సారపాక లోని సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేస్తారు. అనంతరం ఐ టీ సి గెస్ట్ హౌస్ కి చేరుకొని 45 నిముషాలు విశ్రాంతి అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

మహా పత్రిక
ANN తెలుగు

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి



## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

**బోనకల్, మహా:** బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## జగ్జీవన్ రామ్‌కు పోలీస్ కమిషనర్ నివాళి

**ఖమ్మం - మహా:** భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకుంన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**ఖమ్మం, ఏప్రిల్ 5, మహా:** భారత రాజకీయం, సమాజ సేవా రంగాల్లో అమోఘ సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని సందర్భంగా శనివారం ఖమ్మంలో ఘనంగా నివాళులు అర్పించారు. విద్యుత్ శాఖ ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.ఇ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి ప్రత్యేకంగా హాజరై, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.





ఖమ్మం - మహా



ఖమ్మం - మహా



సత్తుపల్లి, మహా



బోనకల్, మహా



కామేపల్లి మహా



కారేపల్లి, మహా



# విద్యతోనే ఉన్నత శిఖరాలు



## మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి

- మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఏప్రిల్ -05,మహా:** మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు.

### దేశం బాగు కోసం..

బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు.

### కూతురిని చదివించిన మహనీయులు జగ్జీవన్ రామ్

బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్ధకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు.

---

## అభివృద్ధి పనులకు భూమిపూజ

**అశ్వారావుపేట, ఏప్రిల్ 5, మహా:** బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అచ్యుతాపురం గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో జయంతి వేడుకలు నిర్వహించి, సామాజిక న్యాయానికి అంకితమైన మహనీయుడి సేవలను గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మండలంలో ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల ద్వారా రూ.1,82,50,000 విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అచ్యుతాపురం ఎస్సీ కాలనీ మరియు నారంవారిగూడెం ఎస్సీ కాలనీల్లో రూ.40 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా నెరవేర్చుతున్నామని, ముఖ్యంగా పేద మరియు మధ్య తరగతి ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.



త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రతి గ్రామానికి అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి, తన వంతు సహాయం ద్వారా మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు చంద్రశేఖర్, వేముల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు దారబోయిన వెంకటమ్మ, రమేష్, ఇనుగంటి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహాలు

## ఎర్రవెల్లిలో కేసీఆర్ అధ్యక్షతన మూడు జిల్లాల నేతలతో సమీక్ష

**ఖమ్మం - మహా:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 27వ తేదీన గ్రాంధియంగా నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన సన్నాహక కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం నాడు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక నాయకుల సమీక్షా సమావేశం ఎర్రవెల్లి ప్రగతి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, గుంతకండ్ల జగదీష్ రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, రావుల చంద్రశేఖరరెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, కందాళ ఉపేందర్ రెడ్డి, రేగా కాంతారావు, బానోతు మదన్ లాల్, మెచ్చా నాగేశ్వరరావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, ఖమ్మం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ వంటి పలువురు నాయకులు ఈ భేటీలో పాల్గొన్నారు. సభ నిర్వహణలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజాసం బంధాల కార్యక్రమాలు, భారీ సమీకరణలు, విస్తృత ప్రచారం తదితర అంశాలపై ఈ భేటీలో విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఖమ్మం జిల్లా కీలకంగా మారుతుండటంతో, అక్కడ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపుదిద్దుకున్నారు. కేసీఆర్ తన ప్రసంగంలో పార్టీ లక్ష్యాలు, ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ తీసుకుంటున్న చొరవలపై ఆవిష్కరించే విధంగా రజతోత్సవ సభను రూపకల్పన చేయాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధిలో పార్టీ పాత్రను ప్రజలకు వివరించేందుకు అన్ని స్థాయిల నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

### ప్రజల్లో బీఆర్ఎస్ బలంగా నిలవాలి

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రజల మనస్సుల్లో మరింత బలంగా నిలవా లని, ఈ సభకు ఒక నూతన ఆరంభ బిందువుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ సమావేశం ద్వారా రజతోత్సవ సభకు మరింత ఊపొచ్చిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 27వ తేదీన జరగనున్న సభను తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మలచేందుకు పార్టీ యంత్రాం గం తీవ్రంగా కృషి చేస్తోంది.



## ఘనంగా జై భీమ్ - జై సంవిధాన్

**ఖమ్మం - మహా:** 23వ డివిజన్ పరిధిలో 'జై బాబు – జై భీమ్ – జై సంవిధాన్' కార్యక్రమం ఎంతో ఘనంగా శనివారం నిర్వహించబడింది. సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఈ వేడుక ఉత్సాహభరితంగా సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ శ్రీమతి పునుగొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ హాజరై పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు దోబ్బుల సౌజన్య , కార్పొరేటర్లు లక్ష్మీ మనోహార్ , చామకూరి వెంకన్న , మద్దూరి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ వేడుకకు ఐఐటీసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, మేడారుపు వెంకటేశ్వర్లు, అంజి రెడ్డి, పాలకుర్తి నాగేశ్వరరావు, దొడ్డ అశోక్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. వన్ టౌన్ ఇన్‌చార్జ్ ఖాదర్ బాబా, మాదూరి సైదారావు, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహమూద్, సంపటం నరసింహారావు, జివిఎల్ నరసింహారావు, దొడ్డ రామారావు, దాసరి శివ, కోల సైదులు, ఖాదర్ బాబా, సర్వర్, మెహరాజ్, ఇక్బాల్, జ్యోతి శేఖర్, అక్బర్, సముద్రాల శ్రీనివాస్, ముక్తార్ తదితరులు కార్యకలాపాలలో పాల్గొన్నారు.



## సన్న బియ్యంతో సామాజిక సౌరభం

**పాలేరు - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పరమ ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పథకాలలో సన్న బియ్యం పంపిణీ ఒక కీలక ఘట్టం. ప్రతి పేద కుటుంబానికీ పోషకాహారం చేరేలా, ప్రతిరోజూ ఆకలికి అడ్డుకట్ట వేసేలా ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ పథకం విజయవంతతకు నిదర్శనంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో జరిగిన సంఘటన ఒక మానవీయతకు నిలువెత్తు చిత్రంగా నిలిచింది. అక్కడి మహిళ కనతల ఉమకు అందిన సన్నబియ్యంతో ఆమె ఇంట్లో వండి చేసిన అన్నాన్ని, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్వయంగా తినడం ఒక ప్రజాస్వామ్య విలువలకు, ప్రజలతో ఏకీభావానికి సంకేతంగా నిలిచింది. జుజ్జులరావుపేట గ్రామంలో శనివారం జరిగిన ఈ సంఘటన, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని పెంపొందించడంలో ఓ ముందడుగు. కనతల ఉమకు ప్రభుత్వం ఇచ్చిన 18 కిలోల సన్న బియ్యం మాత్రమే కాదు అది ఆమె ఇంటిలో పదును పెట్టిన నమ్మకం, ప్రభుత్వంపై ఏర్పడిన గౌరవాన్ని చాటింది. ఆమె చేతులతో వండిన ఆహారాన్ని రాయల నాగేశ్వరరావు , పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తినడం ద్వారా, పథకాల కేవలం ప్రకటనా స్థాయికి పరిమితమై ఉండకుండా ప్రజల జీవితాల్లో ఎలా అంతర్భాగమవుతున్నాయో తెలియజేస్తుంది.



## శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**ఖమ్మం - మహా:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. "శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.



FOLLOW: @ANNTELUGU
6-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు : నెల్లూరి

**ఖమ్మం - మహా:** ప్రజలకు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. లోక కళ్యాణం కోసం 14ఏళ్లపాటు అరణ్యవాసం చేసి, ఎన్నో త్యాగాలకోర్చిన శ్రీ సీతారాముల పవిత్ర బంధం అజారామం, ఆదర్శనీయమని పేర్కొన్నారు. సీతారాముల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లేలా దీవించాలని ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తున్న ట్లు కోటేశ్వరరావు వెల్లడిరచారు.

# కాషాయం జెండా రెపరెపలాడాలి

**ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**

**నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**ఖమ్మం - మహా:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నేడు జరుగనుంది. పార్టీ శ్రేణులు ఖమ్మం జిల్లా నలుమూలలా ఘనంగా వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. 1980 ఏప్రిల్ 6న జనతా పార్టీ నుండి విడిపోయిన నాటి నుండి నేటి వరకు అనేక పలుమార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మిగిలిపోయిందని, ప్రతిపక్షాలు అన్నీ ఏకమైనా దేశంలో బిజెపి బలం ఏమాత్రమూ తగ్గలేదని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, గ్రామాలతో పాటు అన్ని ప్రాంతాల్లో బిజెపి జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు జిల్లా బిజెపి కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల్కెంది. ఆదివారం ఉదయం 8.45 గంటలకు గట్టయ్యసెంటర్‌లోని ఖమ్మం జిల్లా బిజెపి క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం ఖమ్మం అర్బన్ మండలంలోని బల్లేపల్లి, నగరంలోని రోటరినగర్,, వన్‌టౌన్, త్రీటౌన్ ప్రాంతాల్లో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొణిజర్ల మండలంలోని అనంతారం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## జీళ్ళచెరువు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

**కూసుమంచి, ఏప్రిల్ 5, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శివాలయం బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, పాల్గొన్నారు.



## విద్యుత్ బలోపేతానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్

**ఖమ్మం , ఏప్రిల్ 5, మహా:** వేసవిలో ఎక్కువైన వినియోగ భారం వల్ల తలెత్తే తక్కువ ఒత్తిడి సమస్యలను తొలగించేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న పాత 5 మేగా వాల్ట్ అంపియర్లు సామర్థ్యం గల విద్యుత్ బదిలీ యంత్రాన్ని తొలగించి, దానికి బదులుగా 8 మేగా వాల్ట్ అంపియర్లు సామర్థ్యం గల కొత్త బదిలీ యంత్రాన్ని ఏప్రిల్ 4వ తేదీన ఏర్పాటుచేశారు. ఈ కొత్త ఏర్పాటు వల్ల పరిసర ప్రాంతాల్లో నిరంతరంగా, సమర్థవంతంగా విద్యుత్ సరఫరా జరుగుతుంది. తక్కువ ఒత్తిడి సమస్యలు నివారించబడతాయి. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖపై ఉన్నతాధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి, విభాగ అధికారులు బాబురావు, రామారావు, భద్రుపవార్, సహాయ ఇంజినీర్లు యాదగిరి, రమేష్, వెంకన్న, భోజ్యా తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై సంప్రదింపులు

**బోనకల్, మహా:** ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే పి ఆర్ టి యు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తారని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు తెలిపారు.బోనకల్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చే చైల్డ్ కేర్ లీవ్ ను వారి సర్వీస్ కాలంలో మొత్తం వినియోగించుకునేలా,మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత టైం టేబుల్ విధానాన్ని కొనసాగించేలా చూడనున్నట్లు స్పష్టం చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తించేలా తమ ఎమ్మెల్సీ శాసనమండలిలో ఈ సమస్యపై ప్రత్యేకంగా మాట్లాడుతారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి జాప్యం లేకుండా బెనిఫిట్స్ వెంటనే అందేలా తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.తమ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్టియు రాష్ట్ర నాయకులు రెబ్బా శ్రీనివాసరావు, దిలకత్తుల వెంకటరమణ, లింగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరం



**సత్తుపల్లి - మహా:** ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతకు ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కిష్టారం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం 60 వ వార్షికోత్సవ కార్యక్రమానికి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేష వస్త్రం భహుకరించారు. ఆయన తో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కూడా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు లారీ అండ్ టిప్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావీ నాగేశ్వరరావు గ్రామ నాయకులు అప్పారావు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు

ఈ శ్రీరామనవమి సందర్భంగా ఇంట్లో అందరికీ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలిగించాలని శ్రీరామచంద్రమూర్తి దయ మీకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నేడు జరగబోయే సీతారాముల కళ్యాణం లో భక్తులందరూ పాల్గొని ఆ సీతారాముల ఆశీస్సులు పొందాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాఘమై దయానంద్, భద్రాచలంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించామని తెలుపుతున్నాను. మరోసారి మీకు శ్రీరామనవమి శుభాకాంక్షలు.

# భద్రాద్రికి భూ విజ్ఞాన మహావిద్య కిరీటం

## భారతదేశంలో తొలి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

| కొత్తగూడంలో అవతరణ | విద్యతోపాటు ఉపాధికి మార్గం | తుమ్మల ధన్యవాదం సీఎంకు ప్రత్యేక అభినందనలు |
|---|---|---|

**ఖమ్మం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం భూగర్భ సంపదల పరవళ్లు ఎగసే భూమి. సహజసంపదల ఒడిలో ప్రకృతికి దగ్గరగా ఉన్న ఈ జిల్లా ఇప్పుడు అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. దేశంలోనే తొలిసారిగా "ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం" భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు కాబోతున్న విషయం ప్రతి తెలంగాణవాసికి గర్వకారణం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిర్ణయం, మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, అన్నీ కలసి భద్రాద్రి భవితవ్యాన్ని నూతన దిశగా తీసుకెళ్తున్నాయి. అభివృద్ధి బాటలో భద్రాద్రి ముందడుగు వేస్తోంది. భూగర్భ శాస్త్రాల, ఖనిజ శాస్త్రాల, పర్యావరణ విజ్ఞాన ప్రక్రియలకు కేంద్రంగా ఈ ప్రాంతం రూపుదిద్దుకుంటోంది.

### తుమ్మల విజ్ఞానదృష్టికి పండిన ఫలం

తెలంగాణకు ప్రత్యేక శైలి గల నేతగా పేరు గాంచిన తుమ్మల నాగేశ్వరరావు, అభివృద్ధి కోసం చూపే అపార ప్రతిపత్తి మరోసారి ఈ విశ్వవిద్యాలయం రూపంలో తేటతెల్లమైంది. మైనింగ్ కళాశాల స్థాయిని పెంచి, విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి కావాలన్న ఆయన తపనకు ముఖ్యమంత్రి స్పందించి, ఈ ప్రతిష్టాత్మక యూనివర్సిటీని ఆమోదించారు. ఇది మంత్రి తుమ్మల దూరదృష్టికి నిదర్శనమే కాక, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి ఆధారంగా నిలుస్తుంది.

### భద్రాద్రికి అరుదైన గౌరవం

భూగర్భశాస్త్ర, పర్యావరణ విజ్ఞానం వంటి ప్రాధాన్యత గల రంగాలకు విశేష ప్రాముఖ్యత కలిగిన ఈ యూనివర్సిటీ, దేశవ్యాప్తంగా ఇదే తరహాలో ఏర్పాటు కానున్న మొట్టమొదటి విద్యాసంస్థగా చరిత్రలో నిలిచిపోనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సహజ వనరుల ఆధారంగా పరిశోధనలు, పరిశ్రమల అభివృద్ధి, యువ శాస్త్రవేత్తల శిక్షణలకు ఇది కేంద్రబిందువుగా మారనుంది.

### ఉన్నత విద్యకు నూతన తలుపులు

ఈ విశ్వవిద్యాలయంలో జియో కెమిస్ట్రీ, ప్లానెటరీ జియాలజీ, పర్యావరణ భూగర్భశాస్త్రం, స్ట్రక్చరల్ జియాలజీ, ఖనిజ శాస్త్రం వంటి అత్యాధునిక కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర స్థాయిలో కాకుండా దేశవ్యాప్తంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం ద్వారా, నూతన శాస్త్రవేత్తల తరం ఎదుగుదలకి ఇది అంకురార్పణ. 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టబోతున్న ఈ విశ్వవిద్యాలయం, నూతన శకం ఆరంభానికి సంకేతంగా మారబోతుంది.



### అభివృద్ధికి అంకితమైన భౌగోళికత

విద్యా వ్యాప్తి మాత్రమే కాదు, పరిశ్రమలు, రవాణా, నీటి వనరులు, విద్యుత్ ఆధారిత సదుపాయాలు అన్నీ ఈ యూనివర్సిటీకి మద్దతుగా నిలుస్తున్నాయి. ఐటీసీ పేపర్ బోర్డ్, స్టీల్ ప్లాంట్‌లు, హెవీ వాటర్ ప్లాంట్, విద్యుత్ స్టేషన్లు, రైల్వే-రోడ్ మార్గాలు, గోదావరి నది, రాబోయే విమానాశ్రయం అన్నీ కలసి ఈ ప్రాంతాన్ని పరిశోధనలకు పరిపూర్ణ స్థలంగా నిలబెట్టుతున్నాయి.

### సీఎంకు ప్రత్యేక అభినందనలు

జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాము కోరిన అభివృద్ధిని స్వీకరించి, అనూహ్యంగా స్పందించిన ముఖ్యమంత్రి నిర్ణయం భవిష్యత్తు తరాలకు మేలు చేయనుందని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ నిధుల పటములోకి మాత్రమే కాక, భౌగోళిక విజ్ఞాన ప్రపంచానికి కూడా ఒక గర్వకారణంగా నిలుస్తుంది. దేశంలోని భవిష్యత్ భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పర్యావరణ శాస్త్రజ్ఞుల ఊతంగా మారబోతున్న ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి, విద్య, పరిశోధనల మేళవింపుగా తెలంగాణ మేధోమండలిని మురిపించనుంది.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం



**మణుగూరు,మహా:** పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరం కనకయ్య అన్నారు. శనివారం మణుగూరులో జరిగిన మండల స్థాయి వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే సంవత్సరం ఆరు నెలలైనా. ప్రజా, కార్మిక, కర్షక సమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలమైందన్నారు. ఆరు పథకాలు పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందన్నారు . గ్రామాలలో సమస్యలు పేరుకు పోయి ప్రజలు నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యల పరిష్కారం కై సిపిఎం కార్యకర్తలు గ్రామంలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్తున్నామన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు. సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు. సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మడి నరసింహారావు,పిట్టల నాగమణి, పార్టీ మండల కమిటీ సభ్యులు తోట పద్మ. కొంగ్రు గౌరీ సుధాకర్ ములకల ఉత్తం గుండి భీమయ్య శాఖా కార్యదర్శులు. కోటయ్య గుండి రమేష్ తాటి నరసింహారావు సంకిని వెంకట్రావు కొరివి బసవయ్య. విల్సన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 మహా :** ప్రభుత్వ చౌకదుకాణాలలో బియ్యం పంపిణీ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు హెచ్చరించారు. మండల తహశీల్ కార్యాలయం లో శనివారం డీలర్ల తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ప్రతీ కార్డుదారులు కు బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. దుకాణం సమయం పాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధు సుందర రావు , బీ.రవి, డీలర్ల సంఘం. ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో స్కూల్..







**కూసుమంచి, ఏప్రిల్ 05, మహా:** క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అని, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాల గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాం గాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు విధి దీపాల క్రింద కూర్చుని చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయినారని, వీధిదీపాల క్రింద కూర్చుని చదివే స్థితి నుంచి వెలుతురుని పంచే ఎల్ ఈ డి కాంతిలో మన పిల్లలు చదువుకుంటూ ఉన్న పరిస్థితిని. మనం చూస్తున్నాం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, సైకిల్ పై పేపర్ వేసిన దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు.

## వెంగళరావునగర్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**సత్తుపల్లి - మహా:** సత్తుపల్లి యూత్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై అశోక్ కుమార్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజానికి, ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రావు నగర్ యూత్ అధ్యక్షుడు ఎస్.కె జానీ బాషా,సెక్రెటరీ చాంద్ పాషా, అన్వర్ షా, ఫజల్ బాబా, మహేంద్ర భాష, రహీం, జాకీర్,బాజీ, మైబు,అసిఫ్, అహ్మద్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**ఖమ్మం - మహా:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య, భద్రాచలం (భద్రాద్రి)తదితర ఆలయాలలో జరిగే శ్రీసీతారాముల వారి కళ్యాణ మహెూత్సానికి లక్షలాది మంది హాజరై భక్తిప్రపత్తులతో తిలకిస్తారని, దేశవిదేశాలలో కోట్లాది మంది భారతీయులు టీవీలలో వీక్షిస్తారని తెలిపారు.”దక్షిణ గంగా నది”గా పిలువబడుతున్న గోదావరి ఒడ్డున ఉన్న “దక్షిణ అయోధ్య”భద్రాద్రి ఆలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత గురించి ఇటీవల తాను పార్లమెంటులో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిపోయే భక్తుల సౌకర్యార్థం జిల్లా కేంద్రం కొత్తగూడెం సమీపాన ప్రతిపాదిత గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని పార్లమెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ఎంపీ వద్దిరాజు తెలిపారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్థిల్లాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## 8న జరిగే ధర్నాను విజయవంతం చేయండి



**బోనకల్, మహా:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఆపరేషన్ కగార్ ని నిలుపుదల చేయాలని కోరుతూ జరిగే ధర్నాను విజయ వంతం చేయాలని శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత ఎంగిరి లక్ష్మీపురం గ్రామంలో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశ నడిగడ్డపై ఉన్న చతిస్గడ్ రాష్ట్రంలో ఆపరేషన్ కాగర్ పేరుతో నక్సలైట్లు మావోయిస్టులను అరికట్టే పేరుతో ప్రజలను చంపే అధికారం ఎవరికి లేదని అన్నారు. కార్యక్రమంలో కార్మిక కర్షక విద్యార్థి మేధావులు అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పెద్దప్రోలు వెంకటేశ్వర్లు,గోవిందరావు,రామారావు,రవి తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 05, మహా:** మొన్న కురిసిన అకాల వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో మొక్కజొన్న, వరి, మిర్చి పంట రైతులను ఎంత నష్టం జరిగిందో పరిశీలించి సత్వరమే రైతులను ఆదుకోవాలని, పరిహారాన్ని వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి ఎండనక ,వాననక కష్టపడి చేతికి వచ్చిన పంట చేజారిందని బాధల్లో ఉన్న రైతులకు, తీవ్ర నష్టం వల్ల మనస్థాపానికి గురై అనేక సమస్యలకు లోనవుతున్న రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే నష్టపరిహారాన్ని ఎంతవరకు నష్టం జరిగిందో పరిశీలించి నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

**సత్తుపల్లి - మహా:** విద్యార్థి దశలో చదువుతోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు ‘డూ సంధింగ్’ గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు.

### ఉపాధ్యాయులు ప్రత్యక్ష దైవాలు

సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత ఏడాది 62 మంది విద్యార్థులతో “ సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్” అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా , పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిషేధిత మావోయిస్టు పార్టీకి 86 మంది లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 86 మంది సభ్యులు ఐజిపి మల్టీ జోన్ -1 ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లొంగిపోయారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్టీ జోన్ 1 ఐజిపి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా పోలీసులు మరియు 81 బెటాలియన్ మరియు 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న “ఆపరేషన్ చేయూత” కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని, హింసాత్మక నక్సలిజం. మార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న (86) మంది మావోయిస్టు సభ్యులు అనగా ఏరియా కమిటీ మెంబర్లు 04, పార్టీ సభ్యులు 05, ఆర్ పి సి కమిటి 08, ఆర్ పి సి మిలీషియా 27, ఆర్పీసీ డిఎ కె ఎం ఎస్/ కె ఎం ఎస్ 20, ఆర్ పి సి సి ఎన్ ఎం 13, మరియు ఆర్ పి సి జి ఆర్ డి 09, మల్టీ జోన్ 1 ఐ జి పి ముందు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు, అందులో ములుగు జిల్లా కు చెందిన ఎసిఎంలు 3, పార్టీ మెంబర్లు 1, మిలీషియా కమాండర్ 1 మొత్తం 86 మంది లొంగిపోయినట్లు ఐజిపి చంద్రశేఖర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదీవాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు కార్యక్రమాలకు ఆకర్షితులై, పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఈ రెండు జిల్లాల్లో వివిధ స్థాయిలలో పనిచేసిన 224 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని ఐ జి పి తెలిపారు.

09

FOLLOW: @ANNTELUGU

6-4-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు




# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 05,మహా:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానం తరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాల నాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది మరియు కాకెల్లి సైమన్ కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక వివక్షత అసమానతలపై పోరాటం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 05, మహా:** సమాజంలో కులం, మతం, లింగభేదాలపేరుతో సాగుతున్న సామాజిక వివక్షత, అసమానతలపై కార్మికవర్గం ,సిఐటియు కార్యకర్తలు పోరాటం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు పిలుపునిచ్చారు.ఎఫ్రిల్ 6నుండి 14వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు, స్వాతంత్యపోరాట నాయకుడు అమరజీవి బిటి రణదీవె 35 వర్ధంతి సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మధు దేశంలో రాష్ట్రంలో దళితులు ఆదివాసీలు బలహీనవర్గాలు మహిళలు పిల్లలపై తీవ్రమైన హింస జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు సమాజంలో జరుగుతున్న ఈ హింస వెనక కులతత్వం మతోన్మాదం ప్రధానమైన అంశాలుగా ఉన్నాయని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సామాజిక చైతన్యం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 05, మహా:** జిల్లా ప్రజలకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాలు శుకమయం కావాలని ఆకాంక్షించారు. సీతారా ముల కళ్యాణ మహొత్సవానికి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్, పొలిసు, ఇతర ప్రభుత్వ శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలనీ, రహదారుల వెంట గట్టి బందోబస్తుతోపాటు వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన సెంటర్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించానని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో జరిగే ఉత్సవ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖలు ఆదేశించానని అందుకు సంబందించిన ఏర్పాట్లు జరిగాయని కూనంనేని తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**చింతకాని, మహా:** ప్రభుత్వం సంకల్పంతో ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా సన్న బియ్యం సరఫరా చేయబడుతుంది అని చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు పేర్కున్నారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన అన్న పథకం కింద ఉచితగా బియ్యం పంపిణీ చేయడం ప్రత్యేక పేదవాడి కి ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారుబిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి. చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి 2 రేషన్ షాప్ లని చింతకాని మండల తాహాసిల్దార్ అనంతరాజు పాల్గొని రుబ్బెన్ కట్ కన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి, జిల్లా కిసాన్ మార్చ ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు,ఈ అధికార పార్టీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు గారు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందుతులు అరెస్ట్

**ఖమ్మం - మహా:** కీలకమైన జంట హత్య కేసులోని నిందుతులకు బెయిల్ ష్యూరిటీలను కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందుతులను ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన వృద్ధ దంపతుల హత్యల కేసులో అరెస్ట్ అయి జైల్లో వున్న నిందుతులకు బెయిల్ ఇప్పించేందుకు నేరపూరిత కుట్రలో భాగంగా ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంబంధించిన సంతకాన్ని అలాగే పంచాయతీ కార్యాలయం యొక్క ముద్రను ఫోర్జరీ చేసిన నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ ష్యూరిటీలను తయారు చేసి న్యాయస్థానం సమర్పించి తద్వారా గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారని తెలిపారు. జైల్లో వున్న నిందుతులతో పాటు నలుగురు నిందుతులైన భనోత్ భరత్ (వ్యవసాయం) నూనవత్ రవి (వ్యవసాయం) షేక్. లతీఫ్ (న్యాయవాది) పోట్లపల్లి సురేష్ (స్టాంపుల తయారీ) లను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వంకుడోత్ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి - మహా:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న (సోమవారం) ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ సత్తుపల్లి శాఖ బాధ్యులు తెలిపారు. ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు స్థానిక పాత బస్టాండు సెంటరు నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు 2కే-రన్ కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. 2కే-రన్లో పాల్గొనే వారు తెలుపు టీ-షర్టు తప్పని సరిగా ధరించాల్సి ఉంటుందన్నారు. రన్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ వరుసగా నగదు పారితోషికం రూ.1000, రూ.800, రూ.600 చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, విశిష్ట అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్టా దయానంద్ విజయకుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు సత్తుపల్లి (ఏసీపీ) అనిశెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ కోంద్ర నర్సింహా పాల్గొంటారని ఐఎంఏ బాధ్యులు తెలిపారు. పట్టణంలోని ఐఎంఏ సభ్యులందరు పైన తెలిపిన సమయానికి కల్లా చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఐఎంఏ సత్తుపల్లి శాఖ బాధ్యులు కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబరు 8333911345 ను సంప్రదించవచ్చని తెలిపారు.



# సీతమ్మ గొప్పది... కాదు కాదు మా రామయ్యే గొప్పవాడు

**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామి వారికి ఎదుర్కోలు ఉత్సవం కన్నుల పండు వగా జరిగింది. సీతమ్మ తల్లి గొప్పదంటే... కాదు కాదు మా రామయ్యే గొప్పవాడు అంటూ పండితుల మధ్య జరిగిన సంభాషణ భక్తులను ఆకట్టుకుంది. శనివారం ఉదయం నిత్యవిధి పూర్తిచేసుకుని యాగశాలలో చతుస్థానార్చన, ఉత్సవాంగ హెరీమ ము, నిత్య పూర్ణాహుతి జరిపారు. సాయంత్రం నిత్యవిధి అయినాక యాగ శా లలో కార్యక్రమములు, హవనము ముగిం చుకుని శ్రీరామచంద్రమూర్తి వారిని గరుడ వాహనా రూఢునిగా అలంకరించి తిరువీధి సేవగా ముక్కోటి ద్వారం ఎదురుగా ఎదురుకోలు సన్నాహమం టపము వద్దకు చేర్చి సీతారాములను ఎదురెదు రుగా వేంచేపుచేసి ఎదురుకోలు సన్నాహము నిర్వహిం చారు. స్వామి వారి తరపున ఒకరు, అమ్మవారి తరపున ఒకరు సీతారాముల వైభవ ముసు సంభాషణారూపముగా సకలభక్త మనోరం జక ముగా నిర్వహించుట జరిగింది. అనంతరం సీతారా మచంద్రులకు పట్టువస్త్ర సమర్పణ, సుగంధద్రవ్య సమర్పణ జరిపి, ఎదుర్కోలు ఉత్సవము నిర్వహించి మంగళనీ రాజనాన్తరం రాజ వీధిలో తిరువీధి సేవ నిర్వహించారు.

# కేసిఆర్ కేటీఆర్‌లను కలిసిన కమల్ రాజ్



**మధిర ఏప్రిల్ 5 మహా:** ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ శనివారం మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు హైదరాబాదులోని కెసిఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈనెల 27వ తేదీన జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కు సంబంధించి చర్చ కార్యక్రమాన్ని ఖమ్మం నల్గొండ మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన లింగాల కమల్ రాజ్ పార్టీ కార్యక్రమాల గురించి మరియు మధిర నియోజకవర్గం పరిధిలోని మరియు జిల్లాలోని పలు రాజకీయ అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు పార్టీ బలోపేతానికి మరియు మహాసభ కు సంబంధించిన పలు విషయాలను వారితో చర్చించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టి టిఆర్ఎస్ పార్టీ అధికార లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని వారు సూచించినట్లు సమాచారం

# భూ మాఫియా ఆటలు సాగవు

**ఖమ్మం - మహా:** సాగు చేసుకునే రైతులకే భూమి దక్కాలని చారిత్రిక పోరాటం నిర్వహించిన ఖమ్మంజిల్లా గడ్డ మీద భూ మాఫియా ఆటలు సాగవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన –సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. విలువైన భూములు కాజేసేందుకు దొడ్డిదారి ప్రయత్నాలు చేస్తే తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులు సహించబోరని ఆయన తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పుట్టకోటలో ల్యాండ్ మాఫియా సుఫారీ గ్యాంగులతో భూ ఆక్రమణలకు పాల్పడడాన్ని నిరసిస్తూ శనివారం భూ కబ్జా వ్యతిరేక సభను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ రైతాంగాన్ని భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా విలువైన భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే సిపిఐ –సహించబోదన్నారు. తనతో కొంత మందితో కలిసి ఫోటో దిగి దానిని చూపి ప్రజలను వంచించాలని చూస్తున్నా మాఫియా పద్ధతి మార్చుకోకపోతే తగినవిధంగా సమాధానం చెప్పక తప్పదన్నారు. తెలంగాణ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ చేయించుకోరని ఒప్పంద పత్రాలు, గ్రామపెద్దల సమక్షంలో రాసుకుని –అనుభవదారు కాలంలో పేరు చేర్చుకుంటారని సాంబశివరావు తెలిపారు. దీనిని సాకుగా చూపి కొందరు మాఫియాలా తయారై రాష్ట్ర



వ్యాప్తంగా సమస్యాత్మక భూములపై కన్ను వేసి ఆక్రమించుకుంటున్నారని ఆ క్రమంలోనే పుట్టకోటకు ఓ గ్యాంగ్ మాఫియా వచ్చిందని భూ ఆక్రమణలకు పాల్పడుతుందని కూనంనేని –తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలో ఎస్కె జానిమియా కుటుంబానికి చెందాల్సిన భూమి చెందే వరకు సిపిఐ అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాముల పేరు మీద వేలాది ఎకరాలు ఉన్నాయని వాటిని ఎప్పుడో పేదలకు విక్రయించారని దశాబ్దాలు గడిచిన తర్వాత ఇప్పుడు పచ్చటి పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రౌడీయిజంతో రైతులపై గెలిచిన దాఖలాలు చరిత్రలో ఎక్కడ లేవన్నారు. భూమి కోసం నిలబడ్డ రైతులకు మద్దతుగా నిలబడాల్సిన అవసరం, ఆవశ్యకత రైతులుగా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుట్టకోట భూ వివాదంలో ఉన్న ల్యాండ్ మాఫియా జిల్లాలో పలు చోట్ల భూ ఆక్రమణలకు పాల్పడిందని దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. దున్నే వానికే భూమి దక్కాలని చారిత్రక పోరాటం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు, ఎప్పుడు రైతుల పక్షానే నిలబడుతుందని కూనంనేని స్పష్టం చేశారు.